A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 90 శుక్రవారం అక్టోబర్ 06 - 2023 పేజీలు 4. వేల :4 /

## బిజెపికి గుడ్ బై చెప్పిన

# జనసేన అధినేత

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 05:
ఏపీ రాజకీయాల్లో ఎప్పుడూ ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడం కష్టంగా మారింది. ముఖ్యంగా పొత్తుల విషయంలో ఏ పార్టీ ఎటు పోతుందో విశ్లేషకులు సైతం అంచనా వేయలేకపోతున్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న వ్యూహాలు ఎవరికి అంతుచిక్కడం లేదు. బీజేపీతో పొత్తు లో ఉంటూనే అనూహ్యంగా టీడీపీతో పొత్తు ప్రకటించారాయన. అలాగని బీజేపీతో తెగతెంపులు చేసుకున్నారా అంటే ఆ మద్య టీడీపీతో ఉన్నప్పటికి బీజేపీతో దోస్తీ కొనసాగిస్తామని రెండు పడవల ప్రయాణం చేశారు పవన్. దాంతో కమలనాథులు సైతం ఊపిరి పిల్చుకొని జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని చెబుతూ వచ్చారు.

2




### రాష్ట్ర ప్రజలారా, జగన్‌కు ఇచ్చిన ఒక్క ఛాన్స్‌తో

# ఏమేం కోల్పోయారో చూశారా?

### -నారా లోకేశ్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఎక్స్ వేదికగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శలు గుప్పించారు. జగన్ చేసిన పాపాలు రాయలసీమకు శాపాలుగా మారుతున్నాయన్నారు. జగన్ చేసిన నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకి ఉరివేస్తున్నాయన్నారు. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం ప్రత్యేకహోదా వదులుకున్నాడని, విశాఖలో రుషికొండకు గుండు కొట్టిన కేసు తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్ కి నీళ్లొదిలాడని, బాబాయ్‌ని చంపించిన కేసులో తమ్ముడిని రక్షించుకునేందుకు ఏకంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుని ప్రశ్నార్థకం చేశాడని ఆరోపించారు. రాయలసీమ బిడ్డనంటూ క్యాన్సర్ గడ్డలా పీడిస్తున్నాడన్నారుజగన్ ప్రభుత్వం దారుణ వైఫల్యం వల్లే కృష్ణాజలాల కేటాయింపులు పునఃసమీక్ష జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలారా, జగన్‌కి ఇచ్చిన ఒక్క చాన్స్‌తో ఏమేమి కోల్పోయారో గుర్తించండి, రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలు తీర్చే కృష్ణాజలాలలో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే, రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### హీరో విశాల్ ఆరోపణలపై

# రంగంలోకి సీబీఐ


### -సెన్సార్ బోర్డులో ముగ్గురిపై కేసు నమోదు...

తమిళ హీరో విశాల్ నటించిన మార్క్ ఆంటోనీ చిత్రం హిందీ వెర్షన్ కు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు సెన్సార్ బోర్డు సభ్యులు రూ.7 లక్షలు లంచం అడిగారన్న ఆరోపణలపై సీబీఐ రంగంలోకి దిగింది.
సెన్సార్ బోర్డులో ముగ్గురిపై కేసు నమోదు చేసింది. మార్క్ ఆంటోనీ చిత్రం సర్టిఫికేషన్ విషయంలో అసలేం జరిగిందన్న దానిపై సీబీఐ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. త్వరలో వీరిని అరెస్టు చేసే అవకాశముంది.
తాను నటించి, నిర్మించిన మార్క్ ఆంటోనీ చిత్రం హిందీ వెర్షన్ కు క్లియరెన్స్ ఇచ్చేందుకు సెన్సార్ బోర్డు సభ్యులు రూ.7 లక్షలు లంచం డిమాండ్ చేయడంతో ఆగ్రహించిన హీరో విశాల్.. వారు అడిగిన మొత్తం రెండు విడతలుగా చెల్లించారు. వాటికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ల వివరాలతో ఆ తర్వాత ఓ ట్వీట్ చేశారు. ఇందులో జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీతో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. తనలాంటి వారి పరిస్దితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.
దీంతో కేంద్రం వెంటనే స్పందించింది. సెన్సార్ బోర్డు సభ్యులు హీరో విశాల్ చిత్రానికి క్లియరెన్స్ కోసం రూ.7 లక్షల లంచం డిమాండ్ చేయడమే కాకుండా తీసుకున్న విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. వెంటనే విచారణకు ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ ప్రాథమిక వివరాలు సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో సెన్సార్ బోర్డుకు చెందిన ముగ్గురిపై కేసులు పెట్టింది. అయితే వీరి వివరాలను మాత్రం సీబీఐ బయటపెట్టడం లేదు.అయితే సీబీఐ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న వ్యక్తులు మెర్లిన్ మేనగా, జీజా రాందాస్, రాజన్ ఎమ్, మరికొందరు సెన్సార్ బోర్డు అధికారులు కూడా ఉన్నట్లు వార్తా సంస్థ పీటీఐ నివేదించింది. వీరిపై సెప్టెంబర్లో ఒక ప్రైవేట్ వ్యక్తి రూ. 7 లక్షల లంచం పొందేందుకు, హిందీలో డబ్ చేసిన చిత్రానికి అవసరమైన సెన్సార్ సర్టిఫికేట్ కోసం ముంబైలోని సెన్సార్ బోర్డు నుండి అవసరమైన సెన్సార్ సర్టిఫికేట్ పొందడానికి ఇతరులతో కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు వచ్చాయని సీబీఐ ప్రతినిధి వెల్లడించారు.




# అంతా ఓపెన్‌గానే జరిగింది అందులో స్కామ్ ఎక్కడుంది?

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 05: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు కొనసాగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.
చంద్రబాబు తరఫున ప్రమోద్‌కుమార్ దూబే వాదిస్తూ “స్కిల్ కేసుతో చంద్రబాబుకు సంబంధం లేదు. రెండేళ్ల తర్వాత రాజకీయ కారణాలతో ఈ కేసులో ఇరికించారు. డిజైన్ టెక్ సంస్థతో ఇతర సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. చంద్రబాబు సీఎం హోదాలో మాత్రమే నిధులు మంజూరు చేశారు. ఒప్పందం ప్రకారం 40 సెంటర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 2లక్షల మందికి పైగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. అంతా ఓపెన్‌గానే జరిగింది.. ఇందులో స్కామ్ ఎక్కడుంది?చంద్రబాబు పాత్ర ఏముంది?ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. ఆయన అవినీతి చేసినట్లు ఆధారాలు కూడా చూపించలేదు. సీఐడీ కస్టడీలో విచారణకు చంద్రబాబు సహకరించారు. మరోసారి ఆయన కస్టడీ అవసరం లేదు. విచారణ సాగదీయడానికే కస్టడీ పిటిషన్ వేశారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలి” అని కోర్టును కోరారు.సీఐడీ తరఫున పొన్నవోలు వాదనలు వినిపిస్తూ “ ఒప్పందంలో ఉల్లంఘనలు జరిగాయి. కేబినెట్ నిర్ణయం మేరకు ఒప్పందం అమలు జరగలేదు. ఆ తప్పిదాలకు చంద్రబాబే బాధ్యుడు. బ్యాంకు లావాదేవీలపై ఇంకా ఆయన్ను



విచారించాల్సి ఉంది. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ చంద్రబాబుకు అప్లై అవుతుంది. కస్టడీకి తీసుకుని మరిన్ని విషయాలు రాబట్టాల్సిన అవసరం ఉంది”అని చెప్పారు.

# చంద్రబాబుకు రిమాండ్ పొడిగింపు

### -బెయిల్ పిటిషన్ వాయిదా.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 05: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయిన మాజీ సీఎం చంద్రబాబు రిమాండ్ ను ఏసీబీ కోర్టు పొడిగించింది. అక్టోబర్ 19 వరకు చంద్రబాబు రిమాండ్ ను పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబుకు రెండో దఫా విధించిన రిమాండ్ గడువు గురువారంతో ముగిసింది. ఈనేపథ్యంలో జైలు అధికారులు చంద్రబాబును వర్చువల్గా జడ్జి ఎదుట హాజరుపరిచారు. మరోవైపు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ను రెండు వారాల పాటు పొగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.
ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ తో పాటు సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై ఇవాళ వాడీవేడిగా వాదనలు సాగాయి. సీఐడీ తరఫున హాజరైన ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో పాటు చంద్రబాబు లాయర్ ప్రమోద్ దూబే ఘాటుగా తమ వాదనలు వినిపించారు. చంద్రబాబు కస్టడీకి తగిన కారణాలు ఉన్నాయని పొన్నవోలు వాదించగా.. రాజకీయ కారణాలతోనే మరోసారి కస్టడీ అడుతున్నారని దూబే ఆరోపించారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు పాత్రను నిర్ధారించేలా తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏసీబీ కోర్టుకు తెలిపారు. అలాగే చంద్రబాబు ఈ స్కాంకు కర్త, కర్మ, క్రియ అన్నారు. స్కిల్ స్కాంలో రూ.27 కోట్లు టీడీపీ ఖాతాలోకి వెళ్లాయన్నారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ బాండ్ల ద్వారా టీడీపీకి వచ్చిన ఆదాయ లెక్కల్ని ఆయన న్యయమూర్తికి సమర్పించారు. వీటిపై టీడీపీ కి చెందిన ఆడిటర్ ని పదో తేదీన ప్రశ్నిస్తామన్నారు.
చంద్రబాబును రాజకీయ కక్షతోనే జైల్లో ఉంచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన లాయర్ ప్రమోద్ దూబే వాదించారు. అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబు ఒక్కరే తీసుకున్నట్లు చెప్పడం సరికాదన్నారు. అసలు స్కిల్ కేసుతో చంద్రబాబుకు సంబంధమే లేదని, డిజైన్ టెక్ సంస్థతో ఇతర సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయని, చంద్రబాబు కేవలం సీఎంగా మాత్రమే సంతకాలు చేశారన్నారు. స్కిల్ కార్పోరేషన్ ద్వారా 2 లక్షల మందికి శిక్షణ లభించిందని, అంతా ఓపెన్ గానే జరిగిందని, ఇందులో స్కామ్ ఎక్కడుందని ప్రశ్నించారు. అంతా ఓపెన్గానే జరిగింది.. ఇందులో స్కామ్ ఎక్కడుంది?చంద్రబాబు పాత్ర ఏముంది?ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. ఆయన అవినీతి చేసినట్లు ఆధారాలు కూడా చూపించలేదు. సీఐడీ కస్టడీలో విచారణకు చంద్రబాబు సహకరించారు. మరోసారి ఆయన కస్టడీ అవసరం లేదు. విచారణ సాగదీయడానికే కస్టడీ పిటిషన్ వేశారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలి అని కోర్టును కోరారు. మూడు రోజులుగా వాదనలు సాగుతున్నాయి. ఒక బెయిల్, కస్టడీ పిటిషన్లపై ఇంత సుదర్ఘంగా వాదనలు సాగుతూండటం న్యాయవర్గాల్లోనూ ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.



## బిజెపికి గుడ్ బై చెప్పిన జనసేన అధినేత.

కానీ టీడీపీతో పొత్తు విషయంలో మాత్రం ఏమో డౌటే అన్న రీతిలో వ్యవహరిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా పవన్ ఇచ్చిన స్ట్రోక్ బీజేపీ మైండ్ బ్లాక్ అయిందనే చెప్పాలి. కృష్ణజిల్లా పెడనలో జరిగిన వారాహి యాత్రలో భాగంగా పవన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతుంటే బీజేపీలో కల్లోలం సృష్టిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో జగన్ ను గద్దె దించేందుకే టీడీపీతో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందని చెబుతూ.. జనసేన ఎన్డీయే నుంచి పూర్తిగా బయటకు వచ్చినట్లు చెప్పుకొచ్చారయన. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన మాత్రమే కలిసి పోటీ చేయబోతున్నాయని పవన్ చెప్పకనే చెప్పారు.
టైప్ 2 డయాబెటిస్ చాలా ప్రమాదం..జాగ్రత్త!దీంతో ఒక్కసారిగా పవన్ ప్లేట్ మార్చడంతో బీజేపీ దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. ఎందుకంటే ఏపీలో బలపడేందుకు పూర్తిగా జనసేనపైనే ఆధారపడ్డ కాషాయ పార్టీకి ఉన్న ఒక్క ఆధారం కూడా పోవడంతో ఏపీలో బీజేపీ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. అయితే పవన్ హటాత్తుగా ఎన్డీయే నుంచి ఎందుకు బయటకు వచ్చారనే దానిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. బీజేపీతో పొత్తులో ఉండడం వల్ల క్రిస్టియన్, మైనారిటీ ఓటు బ్యాంకు మిస్ అయ్యే అవకాశం ఉందని అలాగే ప్రత్యేక హోదా, విభజన హామీల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఏపీ ప్రజలు గుర్రుగా ఉన్నారు. దీంతో ఎన్డీయేలో ఉండడంవల్ల నష్టమే తప్పా లాభం లేదని భావించి పవన్ వ్యూహాత్మకంగా ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చారని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తానికి ఎన్డీయే నుంచి జనసేన బయటకు వెళ్ళడం బీజేపీకి గట్టి దెబ్బే అని చెప్పాలి.

## పాదయాత్ర చేస్తున్న టిడిపి కార్యకర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి.



ఆంధ్ర ప్రగతి వినుకొండ అక్టోబర్ 05:
శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు చిన్న దేవలాపురం గ్రామనికి చెందిన 70 ఏళ్ళ చింతల నారాయణ, చంద్రబాబునాయుడు కు విరాభిమాని మాజీ సీఎం చంద్రబాబు ని కలవడం కోసం శ్రీశైల నియోజవర్గం వెలుగోడు మండలం చిన్నదేవులాపురం గ్రామానికి చెందిన నారాయణ తన గ్రామం నుండి రాజమండ్రికి పాదయాత్ర గా బయలు దేరి వస్తూ బుధవారం రాత్రి వినుకొండ కు చేరుకోగా రాత్రి జీవి ఆంజనేయులు ను వారి నివాసంలో కలిసి భోజనం చేసి రాత్రి అక్కడే విశ్రాంతి తీసుకొని గురువారం ఉదయన్నే తన పాదయాత్ర మొదలు పెట్టారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి దాటగానే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బైకులపై వచ్చి నారాయణ ను అడ్డగించి అతనిపై దాడి చేసి కొట్టి అక్కడ నుంచి వారు పరారయ్యారు. సమచారం తెలుసుకొన్న టిడిపి నాయుకులు నారాయణ ను పట్టణంలోని ఓ ప్రవేట్ వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.

## ఆంధ్ర క్రీడా పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 05:
నంద్యాల జిల్లాలో త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల పరికరాల నమూనాలను జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా పరికారాలను జిల్లాలోని 410 గ్రామ సచివాలయాలకు, 106 వార్డు సచివాలయాలకు పంపిణీ చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజును కలెక్టర్ ఆదేశించారు.

## 6న ఉయ్యాలవాడ ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.


-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 05:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 06వ తేదీ ఉయ్యాలవాడ మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉయ్యాలవాడ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## భూమా ఆధ్వర్యంలో23వరోజుకుచేరుకున్న రిలే నిరాహార దీక్షలు.

### - దీక్షల్లో పాల్గొన్న నంద్యాల పట్టణనాయకులు,కార్యకర్తలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 05:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 23 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 23 వ రోజు గురువారం 14 వార్డ్,17 వార్డ్,29 వార్డ్,32 వార్డ్,09 వార్డ్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.టీడీపీ నాయకులు తిరుమలేష్,బాల తిమ్మయ్య,గుర్రం లక్ష్మీ,సంపంగి రామకృష్ణా మాట్లాడుతూ
గతంలో ప్రకటించినమేనిఫెస్టోలో కూడా రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, చంద్రబాబు అరెస్టుకు జగన్, వైకాపా నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.అనంతరం దీక్షలో పాల్గొన్నవారికి 29 వార్డ్ టీడీపీ ఇంఛార్జి మంజుల సుబ్బారాయుడు, 37 వార్డ్ ఇంఛార్జి మంజుల వెంకట స్వామి, ఎస్సీ సెల్ మహిళ గుర్రం లక్ష్మీ, నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపజేశారు. 23 వ రోజు దీక్షలో కూర్చున్న సంపంగి రామకృష్ణ,నాగేశ్వర రావు గౌడ్,నగరత్నమ్మ,జయక్రిష్ణ, శ్రీనివాస రెడ్డి, తిరుమలేష్,బ్యాంక్ తిమ్మయ్య,బాల తిమ్మయ్య,పెద్దకొట్టాల కొండా రెడ్డి,శేఖర్ రెడ్డి,టైలర్ సుబన్,చెన్నం శెట్టి శ్రీనివాసులు,మిడతా మురళి,వెంకటేశ్వర్లు,అవాన్,వెంకట నాయుడు,శ్రీనివాసులు బుజ్జి,29,14,17,32 వార్డ్ టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ హక్కులకు అన్యాయం తలపెడితే న్యాయస్థానం తలుపు తడుతాం.

### -బొజ్జా దశరథరామిరెడ్డి హెచ్చరిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 05:
ప్రధానమంత్రి అధ్యక్షతన రెండు తెలుగు రాష్టాల మధ్య నీటి వినియోగం పైన అదనపు నియమ నిబంధనలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు కల్పిస్తూ కేంద్ర కాబినెట్ అక్టోబర్ 4,2023 న తీసుకున్న నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి హక్కులకు తీవ్రవిఘాతం కలిగించేలా ఉన్నాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.
కృష్ణా జలాల నీటి వినియోగంపై కేంద్ర కేబినెట్ నిర్ణయాల నేపధ్యంలో గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ...
రెండు తెలుగు రాష్ట్రాలమద్య నీటి పంపకానికి సంబంధించిన రెండు అంశాలపైనే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు నియమ నిబంధనలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.
ఇందులో మొదటిది నీటి వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ – 1 (బచావత్ ట్రిబ్యునల్) ప్రాజక్టుల వారిగా నీటి కేటాయింపులు చేయకపోతే కేటాయింపులు చేయాలనీ, రెండవ నిబంధన కృష్ణా జలాలు తక్కువగా వచ్చినప్పుడు, ఏ విధంగా వినియోగించాలనే అంశంపై విధివిధానాలను రూపొందించడం అని ఆయన వివరించారు. ప్రాజెక్టుల వారీగా బచావత్ నీటి పంపకాలు చేసినందున, ఏ రాష్ట్రంలోని ప్రాజెక్టుల నీటి హక్కు ఆ రాష్ట్రానికే చెందుతందని ఆయన స్పష్టం చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఒత్తిడికి లొంగి నూతన అదనపు విది విధానాలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు దాఖలు పర్చడం ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు మరీ ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ నీటి హక్కులకు తీవ్రవిఘాతం కలిగిస్తుందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం పేర్కొన్న వివిధ అంశాలను అదనపు విధి విధానాలుగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు దాఖలు పరుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం పోలవరం ద్వారా ఆదా అయ్యే నీటి హక్కులపై ఆంధ్రప్రదేశ్ కు కల్పించిన హక్కులను, రాష్ట్ర విభజన చట్టం అనుమతించిన తెలుగు గంగ, గాలేరు– నగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టైల్ పాండ్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ కు మల్లించడం ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాలను నికర జలాలుగా రాష్ట్ర విభజన చట్టం లో పేర్కొన్న ప్రాజెక్టులకు కేటాయించడం అనే అంశాలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందుంచే విది విధానాలలో పొందుపరచాలని ఆయన కోరారు.
కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర జల వివాదాల చట్టం – 1956 సెక్షన్ 5 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకం చేయాలన్న నిబంధనలు రూపొందించడం పూర్తిగా చట్టవ్యతిరేకమని, అర్ధరహితమని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం నీటి పంపకం చేయాలంటే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మరలా కొత్తగా కృష్ణా జలాలు వినియోగిస్తున్న కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అంశాలను



సమగ్రంగా పరిశీలించి, నాలుగు రాష్ట్రాల కేటాయింపులపై నిర్ణయాలు చేయాలని ఆయన తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పై అంశాలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విధి విధానాలలో చేర్పించాలని డిమాండ్ చేసారు.
రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే స్పందంచాలని ఆయన కోరారు.
పాలకులు తమ రాజకీయ లబ్ది కోసం రాయలసీమ హక్కులను తాకట్టు పెట్టేలాగా వ్యవహరిస్తే, రాయలసీమ సాగునీటి సాధన సమితి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, న్యాయస్థానంలో పోరాటానికి సిద్దం అవుతుందని దశరథరామిరెడ్డి హెచ్చరించారు.

## కార్గోపార్శిల్ కార్యాలయం, స్లీపర్ సర్వీస్ బస్‌ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 05:
నంద్యాల ఆర్టీసీ డిపో నందు గురువారం కార్గో పార్శిల్ సర్వీస్ కార్యాలయాన్ని, అలాగే నంద్యాల నుండి బీహెచ్ఎల్ స్లీపర్ సర్వీస్ నూతన పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణంలో మొక్కలను నాటారు.
ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగులకు అందే అన్ని సౌకర్యాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆర్టీసీ అభివృద్ధి సాధించేందుకు నూతన బస్ సర్వీస్లను, కార్గో పార్శిల్ సర్వీస్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వస్తువులను సురక్షితంగా గమ్యాలకు చేర్చడం జరుగుతుందని, ఆర్టీసీ అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీని ఆదరించాలని కోరారు. ఆర్టీసీ అభివృద్ధికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేసీ కడపజోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్ గంగాధరరావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



# 12వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 05:
నంద్యాల పట్టణం 12వ వార్డు రాజ్ థియేటర్ సమీపంలో ఎంపీ నిధుల నుండి 10లక్షల రూపాయలతో సీసీ డ్రైన్, కల్వర్ట్లు గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాకా బాష, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లాలు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్లా ల్, వార్డు వైసీపీ ఇంచార్జి క్రైపా గోపాల్రెడ్డి, డా. కల్లూరు రామలింగారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ... నంద్యాల పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పట్టణం శరవేగంగా అభివృద్ధి



జరుగుతున్నదని తెలిపారు. పట్టణ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు వైసీపీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్డు, డ్రైనేజ్లు, తాగునీటి పైప్ లైన్లు, కల్వర్ట్లు, విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం, పార్కు తదితర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఎంపీ



నిధుల నుండి 10లక్షల రూపాయలతో 12వ వార్డులో సీసీ డ్రైన్, కల్వర్ట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రత్యేకంగా ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డికి వార్డు కౌన్సిలర్, వార్డు ఇంచార్జీలు ధన్యవాదాలు తెలిపారు. భవిషత్తులో మరింత వార్డు అభివృద్ధికి ఎంపీ నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ.

## -జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 05:
పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణలో భాగంగా 51పోలింగ్ స్టేషన్ల లోకేషన్ మార్పుకు, 17 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు సమర్పించామని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 13 పోలింగ్ స్టేషన్లు, శ్రీశైలంలో 4, నందికొట్కూరులో 2, నంద్యాలలో 7, బనగానపల్లెలో 7, డోన్ నియోజకవర్గంలో 18 పోలింగ్ స్టేషన్ల లోకేషన్ మార్పుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే శ్రీశైలంలో ఒకటి, నందికొట్కూరులో 6, నంద్యాలలో 10 కొత్త పోలింగ్ స్టేషనులకు కూడ ప్రతిపాదనలు పంపామన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు. జిల్లాస్థాయిలో ప్రతి బుధవారం, నియోజకవర్గ స్థాయిలో ప్రతి మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ స్టేషన్ల హేతు బద్ధీకరణ అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి వారు సూచించిన సలహాలు, ఆక్షేపణలను పరిగణలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి భారత ఎన్నికల కమిషన్ కార్యాలయానికి సమర్పించామని డిఆర్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 3వ దశలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేయండి.


## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 06:
మూడవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి భూ పరిపాలన శాఖ కమిషనర్ సాయి ప్రసాద్ మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
కలెక్టర్ ఛాంబర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. మూడో విడతలో 150 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే పనుల ప్రగతి పై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్ లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. రెండవ దశలో 73 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వేలో స్టోన్ ప్లాంటేషన్



పూర్తయిందని జెసి వివరించారు. 338 గ్రామాల్లో భూముల క్రమబద్ధీకరణకు వీఆర్వో, తాసిల్దార్, జెసి లాగిన్ లో ఉన్న సర్వీసులు క్లియర్ అయ్యాయని జెసి వివరించారు. 2003 సంవత్సరం మునుపు అసైన్డ్ భూములకు పట్టాలిచ్చిన రైతులు క్రయవిక్రయాలు జరుపుకునేందుకు ప్రభుత్వం అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు.

# 2023 వైఎస్ఆర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 05:
ప్రజాసేవలో రాణిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ అవార్డుల ప్రదానం కొరకు దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా రెవెన్యూ అధికారి బి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరంలో వైఎస్ఆర్ అవార్డ్స్ కొరకు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మహిళలు, వృద్ధులు మరియు పిల్లల అభ్యున్నతికి 10 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ కాలం పాటు ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత మండల తాసిల్దారుల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని డిఆర్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరకు సుమారు 2 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం.. అనుగుణంగా పటిష్ట భద్రతా చర్యలు.

తిరుపతి జిల్లా వెంకటగిరి
భక్తుల సౌకర్యార్థం ప్రణాళికా బద్ధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులందరికీ అమ్మవారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు.
ఆలయ ప్రాంగణం తో పాటు చుట్టుప్రక్కల 100 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఏ చిన్న ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ఏర్పాటు.జాతర సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ ప్రాంగణం వద్ద పర్యటించి, క్యూలైన్లు అత్యవసర మార్గాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలను జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., గారు ఇప్పటికే చేసి ఉన్నారు జిల్లా ఎస్పీ శ్రీ పీ. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పి శ్రీ కులశేఖర్ గారి ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఈ రోజు తెల్లవారుజామున అర్ధరాత్రి నుండి పటిష్ట భద్రతా చర్యల నడుమ మొదలైన అమ్మవారి జాతర మహోత్సవం..ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు. జాతర ఉత్సవ చివరి దశలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు, పిక్



ప్యాకెటింగ్ లాంటి ఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చిన ఎస్పీ.ఎస్పి గారి ఆదేశాల మేరకు ఆలయం వద్ద పటిష్ఠ భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయుధ దళం శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి గారు, డీఎస్పీలు తిరుపతి ట్రాఫిక్ నరసప్ప, గూడూరు సూర్యనారాయణ రెడ్డి, నాయుడుపేట రాజగోపాల్ రెడ్డి, ఎఆర్ చంద్రశేఖర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2024 లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందాం.




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 05:
బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్లో మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ శాసనసభలో కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సర కాలంలో వైయస్సార్ ప్రభుత్వంలో మనం చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేయవలసిన సమయం ఆసన్నమైందని కాబట్టి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ప్రతి గృహ సారధి ప్రతి వాలంటరీ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి తెలియజేయాలని ఎమ్మెల్యే కారుసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్లీ మనం ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా సాగాలని చిన్నచిన్న విభేదాలు విడనాడి 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ జెండాను ఆంధ్రప్రదేశ్లో ఎగురవేయాలని వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు.

# టిడిపి వీరాభిమాని నారాయణను పరామర్శించిన టిడిపి నాయకులు.

ఆంధ్ర ప్రగతి వినుకొండ అక్టోబర్05:
శ్రీశైలం నియోజకవర్గం బండిఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన చింతల నారాయణ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తన స్వగ్రామం చిన్నదేవలాపురం నుండి రాజమండ్రి వరకు పాదయాత్ర చేస్తుండగా మార్గం మధ్యలో వినుకొండ దగ్గర కొంతమంది వైసిపి దుండగులు వచ్చి అతనిపై దాడి చేసి నువ్వు ఈ పాదయాత్ర ఎందుకు చేస్తున్నావ్? నీకు ఎంత ధైర్యం ఉంటే ఈ పాదయాత్ర చేస్తున్నావ్ అని బెదిరించి అతని కొట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ కొరకంచి లింగారెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, కొరకంచి శంకరన్న, మద్దినేని శివుడు, షేక్ హుస్సేన్ భాష, నంద్యాల పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి జాకీర్ ఖాన్ మరియు తాటికొండ మహేష్ బాబు వీరు అందరూ కలిసి చిన్నదేవలాపురం కి చెందిన నారాయణ ఉన్న హాస్పిటల్ తెలుసుకొని అక్కడికి వెళ్లి పరామర్శించడం జరిగింది.




# గడప గడపకు గ్యారంటీ కార్డు తీసుకవెళుతున్న:టిపిసిసి జనరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5
లక్ష్మీదేవిపల్లి మండలం రెగళ్ళ గ్రామపంచాయితీ లో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు అధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని తండా,సూర్యతండా, దుదీయాతండా,హర్యతండా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమములో ప్రతి ఇంటి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క అరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ,వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మి కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దు,ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుంది గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుంది, ఇందిరమ్మ ఇళ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు అందిస్తుంది, చేయూత 4000వేల రూపాయలు నెలసరి ఫించిన్,10లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా అందిస్తుంది, రైతుభరోసా ప్రతి ఏటా రైతులకు,కౌలు రైతులకు 15000వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు 12000రూ, వరి పంటకు 500రూ బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500రూ వారి ఖాతాల్లో జమ అవుతుంది, 500రూ గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ బి.బ్లాక్ డెలికేట్ రాయల శాంతయ్యా,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్,చుంచుపల్లి మండల మైనార్టీ అద్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్,కొత్తగూడెం పట్టణ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ



ఖాదర్,కాంగ్రెస్ నాయకులు సాంబయ్య,దుబ్లో,బాలాజీ,జానకి రామ్,నునవత్ మురళి,దరవత్ రమేష్,మంజి,రుప్ల,దేవుల,మురళి,దన్ సింగ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రణీత స్టన్నింగ్ గ్లామర్ డోస్

ఏం పిల్లో ఏం పిల్లాడో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ ప్రణీత సుభాష్. ఏం పిల్లో ఏం పిల్లాడో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ ప్రణీత సుభాష్. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది, జూనియర్ ఎన్టీఆర్ రభస సినిమాలలో ప్రణీత నటించింది. అయితే తెలుగులో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ బ్యూటీ సక్సెస్ కాలేకపోయింది. మాతృభాష కన్నడంలో మాత్రం స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. పోకిరి రీమేక్ ద్వారా కన్నడంలోకి హీరోయిన్ గా ప్రణీత ఎంట్రీ ఇచ్చింది. 2021లో ఈ బ్యూటీ పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది. అయితే పెళ్లి తర్వాత కూడా నటిగా సినిమాలు చేస్తూనే ఉంది. హిందీలో హంగామా2తో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం కన్నడంలో ఒకటి మలయాళంలో ఒక మూవీ సెట్స్ పైన ఉన్నాయి. తెలుగులో చివరిగా హలో గురు ప్రేమకోసమే చిత్రంలో ప్రణీత గెస్ట్ రోల్ లో కనిపించింది. సినిమాలలో ఛాన్స్ లు తగ్గిన సోషల్ మీడియా ద్వారా మాత్రం ప్రణీత అందరికి అందుబాటులో ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా తనకి సంబందించిన అప్డేట్స్ ఇస్తూనే ఉంటుంది. అలాగే హాట్ హాట్ ఫోటోలని ఫ్యాన్స్ కోసం షేర్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం ప్రణీతకి ఏడాది వయసున్న కూతురు కూడా ఉంది. కూతురుతో ఎక్కువ టైం స్పెండ్ చేస్తూ ఆ వీడియోలని కూడా ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంటూ ఉంటుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ నడుము అందాలు కనిపించే విధంగా స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని గ్లామర్ లుక్స్ తో మెస్మరైజ్ చేస్తోంది. ఈ ఫోటోతో కుర్రాళ్ళకి వేడి పుట్టిస్తోంది. కరెక్ట్ గా దృష్టి పెడితే ఇప్పటికి హీరోయిన్ గా కొనసాగేంత ఫీచర్స్ ఉన్నాయని కామెంట్స్ చేస్తున్నారు. కొంతమంది నెటిజన్లు హాట్ అంటూ ఎమోజీలు కూడా పెడుతూ ఉండటం విశేషం. ప్రణీత సుభాష్ అందాలని అందరూ ఫిదా అయిపోతున్నారు. ఈ ఫోటోని ఏకంగా 72,617 మంది వీక్షించడం విశేషం.

# సినిమా పోయింది.. నువ్వు చావవేంటి?

భారీ ఆశలు పెట్టుకున్న కమర్షియల్ సినిమా ఫ్లాపైంది. అయితే ఈ ఫ్లాప్ ని తట్టుకోలేకపోయిన సదరు స్టార్ హీరో అభిమానులు హీరోయిన్‌పై నోటిదురుసు ప్రదర్శించారు భారీ ఆశలు పెట్టుకున్న కమర్షియల్ సినిమా ఫ్లాపైంది. అయితే ఈ ఫ్లాప్ ని తట్టుకోలేకపోయిన సదరు స్టార్ హీరో అభిమానులు హీరోయిన్‌పై నోటిదురుసు ప్రదర్శించారు. మాటలతోనే తీవ్రంగా వేధించారు. సినిమా వైఫల్యానికి వారంతా తనను ఎలా నిందించారో ఇప్పుడు సదరు కథానాయిక గుర్తుచేసుకుంది. సినిమా ఫ్లాపైంది.. నువ్వు ఎందుకు చనిపోవు? అని ప్రశ్నించారని వెల్లడించింది. ఇంతకీ ఎవరా హీరోయిన్? అంటే.. బాలీవుడ్ బ్యూటీ డైసీ షా. సల్మాన్ ఖాన్ 'జై హో'(2014)లో నటించిన డైసీ షా ఆ సినిమా పరాజయానికి తాను నిందలు భరించానని గుర్తు చేసుకున్నారు. చాలా మంది ఆ సినిమా బాక్సాఫీస్ కలెక్షన్‌ను 'ఏక్ థా టైగర్' ఆర్జనతో పోల్చారని తెలిపింది. డైసీ షా 'జై హో' సినిమాతో నటనారంగేట్రం చేసింది కానీ .. ఆ సమయంలో సల్మాన్ ఖాన్ ఇతర చిత్రాల రేంజులో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీనిపై డైసీ మాట్లాడుతూ– జై హో విడుదలైన తర్వాత తాను చాలా ట్రోలింగ్‌కు గురయ్యానని చెప్పింది. సినిమా ఫేట్ అలా ఉంటే, తనను ద్వేషించారని.. దానికి చాలా ప్రభావితమయ్యానని తెలిపింది. "ఈ చిత్రం అద్భుతాలు చేస్తుందని ప్రజలు భావించారు. కానీ అది పని చేయలేదు. డైసీ వల్లనే సినిమాకు చెత్త రివ్యూ వచ్చిందని ట్రోల్ చేశారు. సల్మాన్ సర్ అక్కడ కూర్చుని డైసీ, నువ్వు ఎందుకు ఎమోషన్ అవుతున్నావు? అని అడగడం నాకు గుర్తుంది. నేను 'నా తప్పు ఏమిటి? నేనేం చేసాను?' అని ఆవేదన చెందాను. సినిమాకు మూలస్తంభాల్లో నేను కూడా ఉన్నాను. కానీ అతడు (సల్మాన్) మొత్తం ఇంటి నిర్మాత కదా! అనుకున్నాను.." అని తెలిపింది. తాను ఎదుర్కొన్న రకమైన ట్రోలింగ్‌ను గుర్తుచేసుకుంటూ.. నువ్వు ఎందుకు చావకూడదు? అంతకంటే గొప్ప ఇంకేం ఉంటుంది? అని తనను కామెంట్ చేసారని డైసీ తెలిపింది. జై హోకు ముందు.. సల్మాన్ ఖాన్ 'ఏక్ థా టైగర్' లాంటి బ్లాక్ బస్టర్ ని అందించారని అయితే జైహో కలెక్షన్లు %=ఖీ% చిత్రం 'ఏక్ థా టైగర్' కంటే ఎక్కువగా రాలేదని.. ఇది సల్మాన్ అభిమానులను నిరాశపరిచిందని డైసీ షా చెప్పారు. రెండు చిత్రాలను వేర్వేరు బడ్జెట్‌లతో రూపొందించినా కానీ వాటిని పోల్చడం అర్థంలేనిది! అని ట్రేడ్ విశ్లేషించినట్టు తెలిపారు. జై హో సినిమా సామాన్యుల కోసం టికెట్ ధరలు పెంచలేదని డైసీ వెల్లడించింది. టికెట్ ధరలు అస్సలు పెంచలేదు. ఇది మేకర్స్ ఉద్దేశపూర్వకంగా తీసుకున్న నిర్ణయం. 'ప్రజల మనిషి' అని సినిమా ట్యాగ్‌లైన్ పెట్టడం గురించి, సామాన్యుడి జేబుకు చిల్లులు పెట్టాల్సిన వాడు... అలా చేయలేదన్న సల్మాన్ మాటలను కూడా గుర్తు చేసుకున్నారు. జై హో రూ. 60 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, రూ. 136 కోట్లు తెచ్చింది. నా దృష్టిలో సినిమా హిట్ అయింది. అయితే అందరూ దానిని 'ఏక్ థా టైగర్'తో పోల్చినందున సమస్య ఎదురైందని డైసీ తెలిపింది. డైసీ ఆ తర్వాత హేట్ స్టోరీ 3 –రేస్ 3 వంటి చిత్రాలలో కనిపించింది. ఇటీవల కెరీర్ రేసులో వెనకబడింది.



# నిధులన్నీ ధారాళంగా. ఇది సూపర్ హాట్ షో!



అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చాయి అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చాయి. గ్లామర్ వరల్డ్ లో ఎలా ఫోకస్ అవ్వాలో! టెక్నిక్ పట్టుకుని ముందుకెళ్తుంది. చిట్టిపొట్టి దుస్తుల్లో...బికినీ అందాల్లో..స్కిన్ షోతో యువతని ఎలా ఆకర్షించాలో! పనిగట్టుకుని షో చేస్తుంది. తాజాగా బ్యూటీ మరో హాట్ పిక్ తో ఇన్ స్టాలో సంచలనం రేపుతోంది. ఇదిగో ఇక్కడిలా డిజైనర్ దుస్తుల్లో సూపర్ హాట్ గాళ్ అనిపించింది. ఎద అందాల మత్తులో చిత్తు చేస్తోంది. థైషోతో దాడి చేస్తుంది. అమ్మడి ముస్తాబైన విధానం మరింత ఆకర్షణీయం. ఒంటిపై ఎలాంటి యాక్సరసీస్ ధరించకుండా నేచురల్ గానే ఆకట్టుకుటుంది. తలకి హెయిర్ క్లిప్ ధరించింది. ముఖా భాగమంతా లైట్ గా మ్యాకప్..పెదాల సనన్ని స్మైల్..కవ్వించే ఆ కళ్లు సొగసరిని మరింత అందంగా మలిచాయి. ఇక అభిమానుల కామెంట్లకు హద్దు లేదు. గార్జియస్..బ్యూటిఫుల్..మైండ్ బ్లోవింగ్ అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక నిధిఅగర్వాల్ కెరీర్ సంగతి చూస్తే 'హరి హర వీరమల్లు' లాంటి క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడి టాలీవుడ్ ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది. సక్సస్ తో పాన్ ఇండియాలో ఐడెంటిటీ దక్కుతుందని ఆశపడుతుంది. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ అందుకుని సిసలైన లీగ్ లో అడుగుపెట్టాలని చూస్తోంది. కానీ తానెంత తొందరపడుతున్నా ఆ ప్రాజెక్ట్ అంతకంతకు ఆలస్యమవుతుంది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది అన్నచందంగా కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ సవ్యంగా డేట్లు కేటాయించకపోవడంతో ఆ సినిమా షూటింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవలే అవకాశాల కోసం ఫేమస్ స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసింది. ఈ పూజ కాస్త ఉపశమనాన్ని ఇచ్చినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ కాకపోయినా మాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటున్నట్లు వినిపిస్తుంది

# 'సైంధవ్' రిలీజ్ డేట్ ఇదే ..

వెంకటేశ్ కథానాయకుడిగా 'సైంధవ్' సినిమా రూపొందుతోంది. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ సినిమాకి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. టైటిల్ తో .. వెంకటేశ్ ఫస్టులుక్ తో ఈ సినిమా అందరిలో ఆసక్తిని పెంచింది. అలాంటి ఈ సినిమా తాజాగా రిలీజ్ డేట్ సెట్ చేసుకుంది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 13వ తేదీన విడుదల చేయనున్నట్టుగా చెబుతూ, అధికారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు. ముందుగా ఈ సినిమాను డిసెంబర్ 22వ తేదీన విడుదల చేయాలనుకున్నారు. కానీ ఇప్పుడు ఈ సినిమాను సంక్రాంతి బరిలోకి దింపుతున్నట్టుగా చెప్పారు. కెరియర్ పరంగా వెంకటేశ్ కి ఇది 75వ సినిమా, ప్రతినాయకుడి పాత్రను నవాజుద్దీన్ సిద్ధికీ పోషించాడు. ఇతర ముఖ్యమైన పాత్రలలో శ్రద్ధ శ్రీనాథ్ .. రుహాని శర్మ .. ఆర్య కనిపించనున్నారు. సంతోష్ నారాయణ్ సంగీతాన్ని అందించిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి




# కొత్త హీరోతో మలి ప్రయత్నం.. అమ్మడికి కలిసి వస్తుందా..!

ప్రస్తుతం మెహ్రీన్ కొత్త హీరోతో విక్రాంత్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. స్పార్క్ అంటూ రాబోతున్న ఈ సినిమాను విక్రాంత్ రెడ్డి నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించాడు. కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమా తో తెలుగు తెరకు పరిచయమైన మెహ్రీన్ కౌర్ ఆ సినిమాతో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది. వరుస సినిమాలు చేస్తూ అలరించిన అమ్మడు స్టార్ ఛాన్స్ లు అందుకోలేదు కానీ తన మార్క్ చూపించాలని ప్రయత్నించింది. అయితే అమ్మడి కెరీర్ పై తన ఎంగేజ్మెంట్ ఎఫెక్ట్ బాగా పడింది. పొలిటీషియన్ భవ్య భిష్ణోయ్ తో ఎంగేజ్మెంట్ జరుపుకున్న మెహ్రీన్ కొన్ని అనివార్య కారణాల వల్ల పెళ్లి క్యాన్సిల్ చేసుకుంది. ఆ ఎఫెక్ట్ అమ్మడి కెరీర్ మీద బాగా పడింది. అయితే వాటి నుంచి బయట పడేందుకు అనీల్ రావిపుడి %ఖీ 2, ఖీ% 3 సినిమాలు వచ్చాయి. హనీ పాత్రలో మెహ్రీన్ మెప్పించినా సినిమాలు ఫలితాలు అమ్మడికి అంతగా అవకాశాలు రాబట్టలేకపోయాయి. ఇక మధ్యలో చేసిన మంచి రోజులొచ్చాయి సినిమా కూడా కలిసి రాలేదు. మారుతి ప్రభాస్ కాంబోలో వస్తున్న రాజా డీలక్స్ లో మెహ్రీన్ నటిస్తుందని కొంత ప్రచారం జరిగినా సరే వాటిల్లో ఏమాత్రం నిజం లేదని క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం మెహ్రీన్ కొత్త హీరోతో విక్రాంత్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. స్పార్క్ అంటూ రాబోతున్న ఈ సినిమాను విక్రాంత్ రెడ్డి నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించాడు. సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ చేస్తున్నారంటూ హడావిడి బాగానే చేస్తున్నారు. ఈ సినిమాతో మెహ్రీన్ తిరిగి ఫాంలోకి రావాలని చూస్తుంది. పాన్ ఇండియా లెవెల్ లో సత్తా చాటుతున్న తెలుగు సినిమాల్లో కెరీర్ కొనసాగించాలని ప్రయత్నిస్తున్న మెహ్రీన్ కి ఇక్కడ అవకాశాలు రావట్లేదు. మెహ్రీన్ మాత్రం టాలీవుడ్ నుంచి ఆఫర్ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఆల్రెడీ తనని డైరెక్ట్ చేసిన దర్శకులందరితోనూ టచ్ లో ఉంటుందని తెలుస్తుంది. స్పార్క్ హిట్ అయితే కొంతమేరకు అమ్మడికి మార్కెట్ పెరిగే ఛాన్సులు ఉన్నాయి. అయితే స్పార్క్ లో రుక్సర్ థిల్లన్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుంది. మెహ్రీన్ కౌర్ పాత్ర మెయిన్ లీడ్ కాగా రుక్సర్ సెకండ్ హీరోయిన్ గా ఉంటుందని టాక్. ఈ సినిమా మీద మెహ్రీన్ చాలా హోప్స్ పెట్టుకుంది. మెహ్రీన్ కౌర్ అనుకున్న రేంజ్ లో స్పార్క్ సక్సెస్ సాధిస్తుందా సినిమాతో అమ్మడు ఫాం లోకి వస్తుందా అన్నది చూడాలి. లాస్ట్ ఇయర్ ఎఫ్ 3 తర్వాత మళ్లీ ఏడాదికి స్పార్క్ ఛాన్స్ అందుకున్న మెహ్రీన్ దీనితో పాటుగా నీ సిగూవరెగు సినిమాతో కన్నడలో ఎంట్రీ ఇస్తుంది.

